# పండు ఈగల అదుపుకై తక్కువ ఖర్చుతో ఎరలను మనమే తయారు చేసుకోవచ్చు





బాటిల్ ఎర (ట్రాప్)





మామిడిని ఆశించే పండు ఈగ ల్యూర్స్ పుచ్చకాయ ను ఆశించే పండు ఈగ

పండ్లు మరియు కూరగాయ పంటల పై 20–40% నష్టానికి పండు ఈగలు కారణం అవుతున్నాయి. పండు ఈగల నివారణకు రైతులు రసాయన పురుగుమందులను వినియోగిస్తున్నారు. ఈ పురుగు మందులు ఖర్చుతో కూడినవి మరియు వినియోగదారులకు సురక్షితం కానివి.

పండు ఈగల నివారణకు పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా లింగాకర్షక ఎరలను వినియోగించవచ్చును.

**లింగాకర్షక ఎరలు-**

1. ME ల్యూర్ (మామిడి పండ్లను ఆశించే పండు ఈగల కొరకు)
2. CUE ల్యూర్ (పుచ్చకాయ ను ఆశించే పండు ఈగల కొరకు).

**తక్కువ ఖర్చుతో ఎరల (Traps) మరియు ల్యూర్స్ తయారి విధానం:** రైతులు తక్కువ ఖర్చుతో ఎరలను (Traps) తయారు చెసుకోవచ్చు. చిత్రం లో చూపించిన విధంగా ఈ ఎరల తయారికోసం కావాల్సినవి- ఖాళీ వాటర్ బాటిల్, ఒక సన్నని వైరు తో రెండు చివర్ల గట్టిగా కట్టిన 2 అంగుళాల మందమైన నూలు తాడు మరియు ల్యూర్. ఈ నూలు తాడు ను రాత్రంతా ల్యూర్ లో నానబెట్టాలి.

ఒక బాటిల్ ట్రాప్ (ఎర) తయారీ లో ఉపయోగించే ME మరియు CUE ల్యూర్ ల తయారికి సుమారుగా రూ. 35/- వ్యయం అవుతుంది. ఒక ఎకరాకి సుమారుగా 6 ట్రాప్స్ (ఎర) లను వినియోగిస్తారు మరియు వీటిని 30-40 రోజులకి ఒకసారి మార్చాలి.

**ME ల్యూర్ తయారి విధానం:** ఇథైల్ ఆల్కహాల్ 60ml + మిథైల్ యుజినాల్ 40 ml + మెలాథియన్/ DDVP (2,2 - డైక్లోరొవినైల్ డైమెథైల్ ఫాస్ఫేట్) 20ml మిశ్రమాన్ని ME ల్యూర్ తయారి లో వినియోగిస్తారు. ఈ 120 ml మిశ్రమంతో 30 ల్యూర్ లను తయారు చేయవచ్చు. ఈ ల్యూర్ ను మామిడి, జామా, బొప్పాయి, నిమ్మ మరియు ఇతర పండ్ల తోటలలో ఉపయోగించవచ్చు.

**CUE ల్యూర్ తయారి విధానం:** ఇథైల్ అల్కహాల్ 60ml + CUE ల్యూర్ 40ml+ మెలాథియన్ 20ml మిశ్రమాన్ని CUE ల్యూర్ తయారిలో వినియోగిస్తారు. ఈ 120 ml మిశ్రమంతో 30 ల్యూర్ లను తయారు చేయవచ్చు. ఈ ల్యూర్ ను దోసకాయ, పుచ్చకాయ, గుమ్మడికాయ, కాకరకాయ, పొట్లకాయ, దొండకాయ, బీర, సొరకాయ మరియు ఇతర పంటల లో ఉపయోగించవచ్చు.

**ఈ ల్యూర్లను NIPHM నుండి కూడా కొనుగోలు చేసుకొవచ్చు - 1 ల్యూర్ ధర = రూ. 35/-**


ల్యూర్ కొనుగోలు కొరకు సంప్రదించవలసిన చిరునామ:

**సైంటిఫిక్ ఆఫిసర్ (శాస్త్రీయ అధికారి),**
ప్లాంట్ బయో– సెక్యూరిటి డివిజన్,
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్,
హైదరాబాద్, తెలంగాణ- 500030.
Mobile: 08978778729. e-mail: lathasrao@hotmail.com



**NATIONAL INSTITUTE OF PLANT HEALTH MANAGEMENT**
Department of Agriculture & Cooperation, Ministry of Agriculture, Govt. of India
Rajendranagar, Hyderabad-500 030
Phone: 91-40-24015347, Telefax: 91-40-24015346 Visit us at: http://niphm.gov.in